# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 310 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 7 జులై 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ప్రధాని మోడీ ఇండోనేషియా పర్యటన



**న్యూఢిల్లీ జులై 6 (నమస్తే ఉదయం)**

ప్రధాని నరేంద్రమోదీ ఇండోనేసియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకార్తా గగతనలంలోకి ప్రవేశించగానే, ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. ఇండోనేసియాలో పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోదీ

..మిగతా 2లో



### నేటితో ఎన్యూమరేషన్

## ఫారాల పంపిణీ పూర్తి

**పట్టణ ప్రాంతం కలెక్టర్లు శ్రద్ధవహించాలి**

**బిఎల్‌వోలు సక్రమంగా పనిచేసేలా చూడాలి**

**ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**హైదరాబాద్, జులై 6 (నమస్తే ఉదయం)**

ఈ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నాటికి ఎట్టి పరిస్థితులలో పూర్తి చేయాలని కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలతో పాటు పట్టణ ప్రాంతం కలెక్టర్లు దీనిపై శ్రద్ధవహించి వందశాతం ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ అయ్యేలా చూడాలన్నారు. అదనపు సిఇఒ వాసం వెంకటేశ్వర్లు తో కలిసి సోమవారం ఎస్ఐఆర్ పక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన

..మిగతా 2లో

## పర్యాటకశాఖపై సీఎం సమీక్ష



**ఎకో టూరిజంగా... అటవీశాఖ భూముల అభివృద్ధి**

**పర్యాటక పాంతాల అభివృద్ధికి పెద్దపీట**

**మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌ల ఆధునికీకరణ**

**పర్యాటకంపై సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**

**హైదరాబాద్, జులై 6 (నమస్తే ఉదయం)**

తారామతి బారాదరి, దుర్గం చెరువులను పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పర్యాటక కేంద్రాలను గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధికి అసవరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పర్యాటకశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునికీకరించాలని.. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అక్కడ వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు యాదగిరిగుట్ట తరహాలో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని అటవీశాఖ భూములను ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలన్నారు. గుర్రంగూడ ఎకో పార్కు తరహాలో నగరంలో మరిన్ని పార్కులను తీర్చిదిద్దాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలి. అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకాధికారులను నియమించాలన్నారు. పురానాపూల్, హెరిటేజ్ బ్రిడ్జిలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి. ట్రాఫిక్ ను మళ్లించి బ్రిడ్జిపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలి. డిసెంబర్‌లో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్ ఏర్పాట్లు ప్రారంభించాలని సీఎం రేవంత్ దిశానిర్దేశర చేశారు.



## తిరుమలకు కాలినడకన 116 ఏళ్ల వృద్ధురాలు

2

**వివిపి బ్రేక్ దర్శనం కల్పించిన అధికారులు**

### బండి భగీరత్ బెయిల్‌పై

## ముగిసిన వాదనలు



తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

2

## పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో నిరసనలు



**రోడ్డుపైకి వచ్చిన నిరసనకారులు**

**పాక్ దళాల కాల్పుల్లో మరొకరు మృతి**

**భారత్ సాయం కొందరి అభ్యర్థన**

**శ్రీనగర్, జులై 6 (నమస్తే ఉదయం)**

పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ లో నిరసనలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. తాజా కాల్పుల్లో ఒకరు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆందోళన కారులను

..మిగతా 2లో

### 2028 జూన్ నాటికి.....

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

**ప్రాజెక్టు పూర్తయితే 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు**

**ఫ్లోరైడ్ బాధిత గ్రామాలకు తాగునీటి భరోసా.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్, జులై 6 (నమస్తే ఉదయం)**

దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల కల అయిన ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టును జూన్ 2028 నాటికి తప్పకుండా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో టన్నెల్ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు. సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి, ఈ ప్రాజెక్టు కేవలం ఇంజినీరింగ్ నిర్మాణం మాత్రమే

..మిగతా 2లో

### మోటార్లు ఆన్ చేయకుండా

## రైతులపై రేవంత్ కక్ష

**కోపం ఉంటే మాపై కేసులు పెట్టండి రైతుల మీద కక్ష కట్టకండి**

**హమాలీ కార్మికుల హక్కుల సాధనకు అండగా ఉంటాం..**

**హమాలీ కార్మికుల ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కేటీఆర్**

**హైదరాబాద్, జులై 6 (నమస్తే ఉదయం)**

మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్ హాల్-1లో సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కేటీఆర్ హమాలీ కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేస్తూ, వారి సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హమాలీ కార్మికులు ఐక్యంగా

..మిగతా 2లో





### కేసీఆర్ అసెంబ్లీకి

## రావాలి

**కాళేశ్వరంపై**

**వివరణ ఇవ్వాలి**

**కేసీఆర్ తేదీ చెబితే ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించేందుకు సిద్ధం**

**కాళేశ్వరం అవినీతి, ఇందిరమ్మ ఇళ్లపై ప్రజల ముందే చర్చిద్దాం**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్ జూలై 6 (నమస్తే ఉదయం)**

దేశంలోనే "ఎనిమిదో వింత"గా కాళేశ్వరం ప్రాజెక్టును ప్రచారం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరం ఎందుకు కుంగిపోయిందో, వేల కోట్ల ప్రజాధనం ఎలా వృథా అయిందో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని రాష్ట్ర రెవెన్యూ,

..మిగతా 2లో

# ప్రధాని మోడీ ఇండోనేషియా పర్యటన




**మొదటి పేజీ తరువాయి...**

జులై 8న ఆస్ట్రేలియా చేరుకుంటారు. జులై 9న అక్కడ జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనకు బయలుదేరారు. జులై 6 నుంచి 11 వరకు కొనసాగనున్న ఈ ఆరు రోజుల పర్యటనలో ఆయా దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు మోదీ. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై కీలకంగా చర్చించనున్నారు. అలాగే భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ సమావేశం కానున్నారు. పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్‌కు మరింత బలం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణంపై భారత్ నిబద్ధతను ఈ పర్యటన మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ జులై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానిగా నరేంద్ర మోదీ నాలుగోసారి ఇండోనేషియాలో పర్యటిస్తున్నారు. జకార్తాలో అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ప్రధాని మోదీ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించనున్నారు. అనంతరం భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు. అలాగే యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న యోగ్యకర్తలోని ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు. ఇండోనేషియా పర్యటన అనంతరం జులై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. అలాగే ఆ దేశ గవర్నర్ జనరల్ సామ్ మోస్టిన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓల ఫోరంలో పాల్గొని ఇరు దేశాల ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భారతీయ ప్రవాసులతోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఆస్ట్రేలియాపర్యటన అనంతరం జులై 10, 11 తేదీల్లో న్యూజిలాండ్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ దేశ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగనుంది. మరోవైపు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్‌ను సందర్శిస్తున్న తొలి భారత ప్రధానమంత్రిగా మోదీ నిలవనున్నారు. ఆక్లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో సమావేశమై వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ద్వైపాక్షిక సహకారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. గత రెండేళ్లలో ఇరు దేశాల మధ్య ముఖ్యంగా వాణిజ్యం, రక్షణ రంగాల్లో నమోదైన పురోగతిని సమీక్షించ నున్నారు. అదే సమయంలో ప్రముఖ వ్యాపార, క్రీడా రంగాల ప్రముఖులతోనూ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం కానున్నారు. ఆ తర్వాత భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు.

# 2028 జూన్ నాటికి..... ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

**మొదటి పేజీ తరువాయి...**

కాదని, దక్షిణ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షకు రూపం ఇవ్వడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు, భూసేకరణ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా అనుమతులను వేగంగా పూర్తి చేసి పనులు నిరంతరాయంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టన్నెల్‌తో పాటు డిండి ప్రాజెక్టు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కాలువల నిర్మాణాన్ని ఒకే సమగ్ర ప్రాజెక్టుగా భావించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టన్నెల్ పనులు పునఃప్రారంభించిన తర్వాత ఇప్పటికే అర కిలోమీటర్‌కు పైగా పురోగతి నమోదైందని తెలిపారు. దేవరకొండ వైపు నుంచి పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని, శ్రీశైలం వైపు కూడా అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పనులు సాగుతున్నాయని చెప్పారు. టన్నెల్ పనులను మరింత వేగవంతం చేసేందుకు మూడు అత్యాధునిక ఆర్మ్ బూమర్ యంత్రాలు ముంబై పోర్టుకు చేరాయని, ఈ నెలాఖరులో పనుల ప్రదేశానికి చేరుకుని నిర్మాణ వేగాన్ని మరింత పెంచనున్నాయని వెల్లడించారు. ఎస్‌ఎల్‌బీసీ ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి 40 టీఎంసీల నీటిని తరలించి 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు, 618 ఎ-లోరైడ్ ప్రభావిత గ్రామాలకు సురక్షిత తాగునీరు, అలాగే పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా అందుతుందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుకు సవరించిన పరిపాలనా అనుమతి వ్యయం




సుమారు రూ.12,718 కోట్లు అని తెలిపారు. పనుల వేగం ఎంత ముఖ్యమైనదైనా, కార్మికుల భద్రత దానికంటే ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. టన్నెల్ అంతటా తగిన లైటింగ్, సమర్థవంతమైన వెంటిలేషన్, సీనియర్ జియాలజిస్టులు, అథారిటీ ఇంజినీర్లు, నిపుణుల నిరంతర పర్యవేక్షణతో పనులు కొనసాగించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. టన్నెల్ వద్ద పనిచేసే సిబ్బందిని ఇప్పటికే మూడింతలు పెంచినట్లు, అదనపు యంత్రాలు, ప్రత్యేక పరికరాలు, సాంకేతిక నిపుణులను సమీకరిస్తున్నట్లు తెలిపారు. యంత్రాల రవాణా, కస్టమ్స్ అనుమతులు, సాంకేతిక సిబ్బంది నియామకం వంటి అంశాల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిండి ప్రాజెక్టు, నక్కలగండి రిజర్వాయర్, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, కాలువల నెట్‌వర్క్ పూర్తయితేనే ఎస్‌ఎల్‌బీసీ పూర్తి ప్రయోజనాలు రైతులకు అందుతాయనిమంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హై లెవల్ కెనాల్, లో లెవల్ కెనాల్, ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం, కాలువల సామర్థ్య పెంపు పనులపైనా సమీక్ష నిర్వహించిన మంత్రి, అవసరమైన చోట కాలువలను విస్తరించి భవిష్యత్తులో అదనపు నీటి ప్రవాహాలను సురక్షితంగా మోయగల విధంగా రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు.

'ఎస్‌ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను జూన్2028 నాటికి అన్ని విధాలుగా పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టులు దక్షిణ తెలంగాణ రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా, ఎ-లోరైడ్ బాధిత ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించి ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తాయి' అని అన్నారు. సమీక్షలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) వి. రమేష్ బాబు, ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# కేసీఆర్ అసెంబ్లీకి రావాలి

**మొదటి పేజీ తరువాయి...**

హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ తేదీ, సమయం సూచిస్తే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సోమవారం సిద్ధిపేట జిల్లా ములుగు మండలంలో సహచర మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టింది మీరే... కూలింది మీ హయాంలోనే ఇప్పుడు మళ్లీ అక్కడికి వెళ్లి గొప్పలు చెప్పుకోవడం కూడా మీరే. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధమేంటి?" అని ప్రశ్నించారు. ప్రతి పేదవాడి చెమటోడ్చి చెల్లించిన పన్నుల డబ్బుతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లేక కుంగిపోతే, దానికి బాధ్యత వహించాల్సింది బీఆర్‌ఎస్ నాయకత్వమేనని అన్నారు. గోదావరి జలాలను కృష్ణా పరివాహక ప్రాంతాలకు తరలించే పేరుతో నిర్మించిన ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేసి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంపై ఎన్ని నిరాధార ఆరోపణలు చేసినా ప్రజలు వాటిని తిరస్కరిస్తూనే ఉన్నారని, అధికార దాహంతో చేస్తున్న రాజకీయాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతున్నారని అన్నారు. నిజంగా ప్రజాహితం కోసం సూచనలు ఇవ్వాలనుకుంటే అసెంబ్లీ వేదిక సిద్ధంగా ఉందని, అక్కడే అన్ని అంశాలపై బహిరంగంగా చర్చిద్దామని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఇప్పటికీ 32 వేల కుటుంబాలు పూరిగుడిసెల్లో జీవిస్తున్నాయని ప్రభుత్వం గుర్తించిందని, రెండో విడత నుంచి నాలుగో విడత వరకు వారికి అత్యంత ప్రాధాన్యంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం సిద్ధిపేటతో పాటు కొద్ది ప్రాంతాల్లో మాత్రమే ఇళ్లు నిర్మించి, మిగిలిన నియోజకవర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. నిర్మించిన ఇళ్లను కూడా అసంపూర్తిగా వదిలేసిందని అన్నారు. గత పదేళ్లలో ప్రతి ఏడాది లక్ష ఇళ్లు నిర్మించి ఉంటే నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ప్రస్తుతం మెదక్, హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేస్తున్నామని, మహిళల సాధికారతకు ప్రాధాన్యమిస్తూ ఆడబిడ్డల పేరుతో ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో తొలి విడత ఇందిరమ్మ ఇళ్లలో ఇప్పటికే లక్షా 30 వేల ఇళ్ల గృహప్రవేశాలు పూర్తయ్యాయని, మరో 70 నుంచి 75 వేల ఇళ్లు శ్లాబ్ దశకు చేరుకున్నాయని తెలిపారు. కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. మొదటి విడత విజయవంతం కావడంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టారని, ఈ విడతలో రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామని, ప్రతి నియోజకవర్గంలో రెండు వేల ఇళ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వివరించారు. ఇందులో 1,500 కొత్త ఇళ్లతో పాటు గతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన 500 రేకుల ఇళ్లు, మొండిగోడల ఇళ్ల పూర్తి కోసం కూడా నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి తెలిపారు.

### బండి భగీరత్ బెయిల్‌పై

# ముగిసిన వాదనలు

## తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్, జులై 6 (నమస్తే ఉదయం)**

పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని కోర్టులో పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. నిందితుడిపై బాలిక తల్లి ఫిర్యాదు చేయగా పోక్సో కేసు నమోదు చేశామని తెలిపారు. బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేశాక ఆరోపణలు తీవ్రంగా ఉండటంతో అభియోగాలను సవరించినట్లు పోలీసులు చెప్పారు. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం నిందితుడు స్నేహం పేరుతో పరిచయం చేసుకుని, పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. బండి భగీరథ్ తండ్రి కేంద్ర మంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపుతోందని బాధితురాలి తరఫు న్యాయవాది వాదించారు. దర్యాప్తు దశలో బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు. ఇంకా ఈ కేసులో సాక్షులను విచారణ చేయాల్సి ఉందని.. బెయిల్‌పై బయటకు వస్తే సాక్షులు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు విచారణ పారదర్శకంగా జరుగుతుందని కోర్టులో బాధితురాలి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది.

### తిరుమలకు కాలినడకన

# 116 ఏళ్ల వృద్ధురాలు

**తిరుమల, జులై 6 (నమస్తే ఉదయం)**

శ్రీవారి దర్శనం కోసం కాలినడకన వచ్చిన 116 ఏళ్ల వృద్ధురాలు నవనీతమ్మకు టీటీడీ వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించింది. నవనీతమ్మతో పాటు ఆమె కుటుంబసభ్యులకు వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించారు. ఈ విషయాన్ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఎక్స్ వేదికగా వెల్లడించారు. వందేళ్లు దాటిన వృద్ధురాలు శనివారం నాడు అలిపిరి నడక మార్గంలో తిరుమలకు వచ్చారు. దీనికి సంబంధించిన వీడియోను కొంతమంది సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. అయితే ఆ వృద్ధురాలిది కర్ణాటక అని మొదట ప్రచారం జరిగింది. ఇది చూసిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వృద్ధురాలి వివరాలు తెలిస్తే టీటీడీ ఆఫీసులో సంప్రదించాలని ఎక్స్‌లో పోస్టు కోరారు. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ సిబ్బంది ఆమె వివరాలను సేకరించారు. వృద్ధురాలిని తమిళనాడుకు చెందిన నవనీతమ్మగా గుర్తించి, టీటీడీ చైర్మన్‌కు సమాచారం అందించారు. వృద్ధురాలి వివరాలను తెలుసుకున్న బీఆర్ నాయుడు ఆమెతో పాటు కుటుంబసభ్యులకు వీఐపీ బ్రేక్ దర్శనం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం టీటీడీ అధికారులు వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించారు. రంగనాయకుల మండపంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర వేదపండితులతో వేదాశీర్వచనం చేయించి, పట్టువస్త్రం కప్పి, తీర్థప్రసాదాలు అందజేశారు. నవనీతమ్మకు నమస్కరించి ఆశీర్వాదం కూడా తీసుకున్నారు. దీనిపై బీఆర్ నాయుడు మరోసారి స్పందిస్తూ.. నవనీతమ్మను గుర్తించడంలో తమవంతు సహకారం అందించిన సోషల్‌మీడియా మిత్రులందరికీ, అలాగే టీటీడీ విజిలెన్స్ అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఒక భక్తురాలి జీవితకాల కోరిక నెరవేర్చిన ఈ సందర్భంగా తమ అందరికీ ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని కలిగించిందని పేర్కొన్నారు.

## నేటితో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి

**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్రంలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమ పురోగతిపై కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో సూపర్ వైజర్ల ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఎక్కడైతే బిఎల్‌ఒలు బలహీనంగా ఉన్నారో వారిని గుర్తించి ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో వారికి సూపర్ వైజర్లు సహకరించాలన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో స్థానికంగా వాలంటీర్లను గుర్తించి వారి ద్వారా పూరించేందుకు ఓటర్లకు సహకరించాలని సూచించారు. సంబంధిత సూపర్ వైజర్ల ఫోన్ నెంబర్లను మీడియా ద్వారా తెలియజేయాలని కలెక్టర్లను ఆదేశించారు. హైదరబాద్లో ఇప్పటికే ప్రారంభమైన 16 హెల్ప్ డెస్క్ లతో పాటు అవసరమైన చోట అదనంగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్లను సిఇఒ ఆదేశించారు. పూర్తయిన ఎన్యూమరేషన్ ఫారాలలో సదరు ఓటరు, బిఎల్‌ఒ సంతకాలు ఉండేలా చూడాలని దీంతో పాటు ఫోటోలు ఉండేలా చూడాలని సిఇఒ ఆదేశించారు. ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలు విస్తృతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలకు సంబంధించి డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను కూడా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వివిధ పోలింగ్ కేంద్రాలలో కాకుండా ఒకే పోలింగ్ కేంద్రంలో వారి పేర్లు ఉండేవిధంగా చూడాలన్నారు. ఆన్ లైన్ ద్వారా వచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను కూడా బిఎల్‌ఒలు సరి చూసు కోవాలని, ఎన్యూమరేషన్ ఫారాలను నింపడంలో మరోసారి బిఎల్‌ఒలకు, సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లను సిఇఒ ఆదేశించారు. బిఎల్‌ఒలు తప్పనిసరిగా రాజకీయ పార్టీలతో సమావేశాలు జరిగేవిధంగా చూడాలని, సర్ ప్రక్రియపై వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సిఇఒ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ ఎన్నికల అధికారి చారి, డిప్యూటీ కలెక్టర్ చెన్నయ్య, చిరంజీవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మోటార్లు ఆన్ చేయకుండా రైతులపై రేవంత్ కక్ష

**మొదటి పేజీ తరువాయి...**

ఉండి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. రేవంత్ రెడ్డి నీకు మా మీద కోపం ఉంటే కేసులు పెట్టుకో కానీ రైతుల మీద పగ తీర్చుకోకు, రాష్ట్రంలో వర్షాలు లేకున్నా కన్నెపల్లి పంప్ హౌస్ దగ్గర లక్ష క్యూసెక్కుల నీళ్ళు సముద్రంలోకి పోతున్నాయి. కరువు ఉన్నా, వర్షాలు పడకపోయినా గోదావరిలో ఎప్పుడూ నీళ్లుండే ప్రాంతం తెలుసుకొని కేసీఆర్ ప్రాజెక్టు కట్టాడు. కన్నెపల్లి ప్రాజెక్టులో రెండు పంపులు ఆన్ చేస్తే కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రాష్ట్రమంతా నీళ్ళు పారి సుభిక్షమవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మోటార్లు ఆన్ చేస్తలేడని విమర్శించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న హమాలీ కార్మికుల సేవలు అమూల్యమైనవని అన్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రజలకు అవసరమైన సరుకుల సరఫరాలో హమాలీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. హమాలీ కార్మికుల సంక్షేమం, భద్రత, జీవనోపాధి మెరుగుదలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, వారి అభ్యున్నతికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర హమాలీ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, భువనగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి క్యామ మల్లేశం, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్టీయూ నాయకులు రాంబాబు యాదవ్, హమాలీ సంఘం నాయకులు, కార్మికులు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో నిరసనలు

**మొదటి పేజీ తరువాయి...**

అణిచివేసేందుకు పాక్ కఠినంగా వ్యవహరిస్తోంది. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే.. జులై 9న ఫైనల్ యాక్షన్‌ను ప్రారంభిస్తామని జమ్మూకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ పాక్ సర్కారుకు అల్టిమేటం ఇచ్చింది. తమ నిరసనల్లో భాగం కావాలని పీఓకే ప్రజలు, ప్రవాస కశ్మీరీలకు పిలుపునిచ్చింది. ఆ రోజున పీఓకేలో పర్యటించాలని ఇస్లామిక్ కోఆపరేషన్ ఆర్గనైజేషన్, ఐరాస ప్రతినిధులు, అంతర్జాతీయ మీడియా, మానవహక్కుల సంఘాలను ఆహ్వానించింది. ఆ డెడ్‌లైన్ గడువు వరకు క్రమశిక్షణతో వ్యవహరించాలని తన మద్దతుదారులను కోరింది. పాక్ ప్రభుత్వ అణచివేతలు, పౌరుల హత్యలను అంతర్జాతీయ సమాజం గమనించాలని జేఏఏసీ అభ్యర్థించింది. నిరసల్లో భాగంగా ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించింది. సమాచార వ్యవస్థను పునరుద్ధరించాలని, ఆహారం, మందుల సరఫరాను అడ్డుకోవద్దని, నిర్బంధంలో ఉన్న తమ నాయకులను విడిచిపెట్టాలని, 38 పాయింట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని జేఏఏసీ డిమాండ్ చేస్తోంది.




## అఖండ భారతం కోసం ఆత్మబలిదానం చేసిన జాతీయవాది డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

### బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, జూలై 6 (నమస్తే ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని విజేత కళాశాల సమావేశ మందిరంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా యువతలో దేశభక్తి, జాతీయ చైతన్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మేర యువ భారత్ సభ్యులు, భారతీయ జనతా పార్టీ యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలో జన్మించిన ప్రముఖ విద్యావేత్త, జాతీయవాది, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులని తెలిపారు. దేశ సమైక్యత, అఖండ భారత నిర్మాణం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని, దేశ సమగ్రత కోసం ఆత్మబలిదానం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. జమ్మూ--కాశ్మీర్ భారతదేశంలో పూర్తిగా విలీనం కావాలని ఆకాంక్షిస్తూ "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండవు" అనే నినాదంతో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నడిపించిన నాయకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు దేశ సమైక్యతకు మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. కేవలం 33 సంవత్సరాల వయస్సులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించి విద్యారంగంలో విశిష్ట సేవలు అందించారని, విద్య, క్రమశిక్షణ, జాతీయతకు ప్రతీకగా నిలిచిన మహనీయుడని తెలిపారు. యువత ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి దేశాభివృద్ధి, సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విజేత కళాశాల డీన్ నూకరాజు, ప్రిన్సిపాల్ కాత్యాయని, యువ నాయకులు పరశురాం, రేవంత్, కృష్ణ, వెంకటేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# పెంపుడు జంతువులతో జాగ్రత్తగా ఉండాలి

**బుద్వేల్, జూలై 6 (నమస్తే ఉదయం)**

జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే ప్రాణాంతక రోగాలపట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండటం మంచిదని, జీవీకే ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ (జీవీకే ఈఎంఆర్ఐ జీహెచ్ఎస్) కన్సల్టెంట్ డాక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ మేనేజరు డాక్టర్ రమ లు అన్నారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ సోషల్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు బి యాదగిరి, ఎం రమేశ్ గౌడ్ ల సహకారంతో జీవీకే ఈఎంఆర్ఐ జీహెచ్ఎస్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ లోని ఆదర్శ విద్యాలయ హై స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ జి శరవన్ కుమార్, జి కళ్యాణి ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డాక్టర్ చంద్రశేఖర్. డాక్టర్ రమ లు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్



డాక్టర్ రమ

విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. జంతువులను తాకిన తర్వాత సబ్బుతో శుభ్రంగా చేతులను కడుక్కోవాలన్నారు. సమయానికి పెం పుడు జంతువులకు యాంటీ రేబీస్ టీకాలు వేయించాలన్నారు. జీవీకే ఈఎంఆర్ ఐ జనరల్ మేనేజరు మేజర్ డాక్టర్ అచిన్ అరోరా మార్గదర్శనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. డిజిటల్ ప్రొజెక్టర్ స్క్రీన్ ద్వారా పెంపుడు జంతువుల పట్ల అజాగ్రత్తగా ఉంటే ఎలాంటి నష్టాలు, అనారోగ్య సమస్యలు సం భవిస్తాయో వివరించారు.

# గుల్షన్ నగర్ నాలాపై 'కమిషనర్'కు వినతి: వానొస్తే వరద గండం.. దోమలతో రోగాల ముప్పు!


### అధికారుల నిర్లక్ష్యంపై 'సాగర్' గళం.. తక్షణమే రంగంలోకి దిగాలని డిప్యూటీ కమిషనర్‌కు విజ్ఞప్తి

**శేరిలింగంపల్లి : జూలై 6, (నమస్తే ఉదయం)**

కొద్దిపాటి వానకే ఆ నాలా చెరువును తలపిస్తోంది.. పేరుకుపోయిన ప్లాస్టిక్, నిర్మాణ శిథిలాలతో వరద నీరు రోడ్లపైకి చేరి బస్తీ జనాన్ని బేజారెత్తిస్తోంది. ఒకవైపు మురుగునీరు, మరోవైపు దోమల గుంపులతో స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు. గుల్షన్ నగర్ బస్తీవాసుల దశాబ్దాల నాటి నాలా దుస్థితిపై అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ సోమవారం డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ ని కలిసి వినతిపత్రం అందజేశారు. అధికారులు తూతూమంత్రంగా కాకుండా తక్షణమే క్షేత్రస్థాయిలోకి దిగి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం ముంచుకొస్తున్నా గుల్షన్ నగర్ నాలాలో చెత్తను తొలగించకపోవడంపై సాగర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నాలా మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలు, మట్టితో నిండిపోవడం వల్ల నీరు ముందుకు వెళ్ళక పోవడంతో రోడ్లపైకి పొంగిపొర్లుతోందని దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పేరుకుపోయిన వ్యర్థాల కారణంగా దోమలు విపరీతంగా పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాలాను యుద్ధప్రాతిపదికన శుభ్రం చేయించాలని కోరారు.అధికారుల హామీ..ఈ సమస్యపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ సానుకూలంగా స్పందించారు. సంబంధిత ప్రజారోగ్య, ఇంజనీరింగ్ అధికారులతో తక్షణమే మాట్లాడి నాలా పూడికతీత పనులను త్వరగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నయీమ్, రోహిత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని బస్తీ సమస్యలను అధికారులకు వివరించారు.



గుల్షన్ నగర్ నాలాను పరిశీలిస్తున్న అంజనేయులు సాగర్ బస్తీ వాసీలు.



# ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ.. 112అర్జీలు స్వీకరించిన అధికారులు

**రంగారెడ్డి జిల్లా,జులై 06(నమస్తే ఉదయం)**

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి,సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 112 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి,వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం సమీక్షిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణిలో రెవెన్యూశాఖకు 36,ఇతర శాఖలకు 76,మొత్తం 112 దరఖాస్తులు అందాయి.. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్‌కు సహకరించాలి

### గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్చార్జి వై.శ్రీధర్

**రాజేంద్రనగర్,జులై06(నమస్తే ఉదయం)**

ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించాలని గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్చార్జి వై.శ్రీధర్ అన్నారు.రాజేంద్రనగర్ లోని బూత్ నెంబర్ 329,330,331మాణిక్యమ్మకాలనీ ,అంబేద్కర్ నగర్ బస్తీలో బిఎల్వోలు లలిత,లక్ష్మి,శశిరేఖ,లు ఉదయం నుండి సాయంత్రం వరకు రాత్రి 7గంటల వరకు ప్రజలు తమకు తమ తమ ఇంటికి వచ్చేవరకు ఉండి వారి యొక్క విధులు నిర్వహిస్తూ ఎన్యుమరేషన్ ఫామ్స్ దాదాపు 80శాతం పూర్తి చేయడం జరిగింది.ఓటర్లకు వివరిస్తూ అవగాహన కల్పిస్తూ వారి విధులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్చార్జి వై.శ్రీధర్, బిఎల్ఎ ఈ.వేణుగోపాల్, పెంటయ్య,అరుణ్ కుమారులు బిఎల్ఓలకు సహకరిస్తూ పని చేయడం జరిగింది.గత నెల మే25వ తేదీన మొదలైన ఎస్ఐఆర్ ఈనెల జూన్ 24వ తేదీ వరకు ప్రజలకు అందుబాటులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.అర్హులైన ఓటర్లు మిగిలిపోకుండా,ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎస్ఐఆర్ సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని వై.శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.పోలింగ్ స్టేషన్ అయినా ఏబీఎన్ హైస్కూల్ లో బిఎల్ఓలో అందుబాటులో ఉంటూ ఇంటింటికి తిరిగి పనిచేయడం జరుగుతుందని తెలిపారు.




# ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,జూలై 6(నమస్తే ఉదయం)**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (రాజూవఎఖుశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ --ా×=) కార్యక్రమం పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్ సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నమోదు అధికారులు, సూపర్వైజర్లు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో పంపిణీ చేయాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ, క్షేత్రస్థాయిలో పూర్తి వివరాలను సేకరించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ఇప్పటికే 88.58 శాతం పూర్తయిందని, మిగిలిన పంపిణీని మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు (నవశ్రీజూ ఐవంఎం) ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వచ్చే వారం రోజుల్లోనే ఫారాల పంపిణీ, ఫారాల స్వీకరణ, డిజిటైజేషన్ ప్రక్రియలను పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంలో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, జిల్లా ఎన్నికల విభాగం అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, దళిత సంఘాల నాయకులు

# బాబు జగ్జీవన్రామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి : ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్

**బుద్వేల్, జూలై 6 (నమస్తే ఉదయం)**

భారత దేశ రాజకీయాలలో తనకంటు ప్రత్యేక స్థానం సంపాదిం చుకున్న బాబు జగ్జీవన్ం ఆదర్శప్రాయుడని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా ఆరాంఘర్ లోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా లో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత ఉప ప్రధానమంత్రిగా, కేంద్రంలో రక్షణ, కార్మిక, ఉపాధి, వ్యవసాయ శాఖా మంత్రులుగా పనిచేసిన బాబు జగ్జీవన్ రాం ఏ పదవి చేపట్టిన ఆ పదవి కి వన్నె తీసుకువచ్చారన్నారు. ఆయన ఆశయ సాధనకు ఈ నాటి యువత ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు దాసరి రమేశ్, వనం నర్సింహ్మా మాదిగ, పలుగుచెరువు మహేశ్, రగడంపల్లి శ్రావణ్. పి జీవన్ దాస్, నందిగామ నర్సింహ్మా, పోతురాజు యాదయ్య, క్యాసారం శంకర్ రావు, ఎడ్లకాడి సూర్యం, ఎన్ ధనుంజయ్, మలాకీ రత్నం, అస్లాం, కాంగ్రెస్ నాయకులు టి ప్రేంగౌడ్, బి మహేందర్ గౌడ్, సాగర్ గౌడ్, సోమ శ్రీనివాస్ గు ప్తా, గొల్కొండ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనే ధ్యేయం

### బిజె పి పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి

**రాజేంద్రనగర్,జులై06(నమస్తే ఉదయం)**

జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనే ధ్యేయమని పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి అన్నారు.అత్తాపూర్ డివిజన్ హైదర్గూడ చౌరస్తాలో జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం అత్తాపూర్ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి విచ్చేసి మాట్లాడారు.వారు చేసిన సేవలు స్వాతంత్ర్యం అనంతరం దేశం గాడి తప్పుతున్న వేళ సమస్యలపై గళమెత్తి దేశాభివృద్ధికి జాతీయవాద భావాలతో పని చేసే "జన్ సంఘ్(నేడు బీజేపీ) "ను స్థాపించారు.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భారత్ ఒక విశ్వగురుగా,వాసుధైక కుటుంబంగా ప్రపంచానికి ఆదర్శంగా రూపుదిద్దుకోవడమే ముఖర్జీ ఆకాంక్ష అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కడెం సుధాకర్,జిల్లా ఆఫీస్ సెక్రటరీ విజయకుమార్,జయానంద్ రెడ్డి,నల్లింగ్ రమేష్,రాజు,సతీష్,శ్రీను,లక్ష్మీకాంత్ రెడ్డి,శివ,ప్రవీణ్,చెంద్,శేఖర్ శెట్టి,అనిల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం వైఫల్యం

### కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్

**రాజేంద్రనగర్,జులై06(నమస్తే ఉదయం)**



ప్రజల సమస్యల పరిష్కారంలో అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందిందని కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి కాటేదాన్ డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లో "బస్తీ"బాట కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ పాల్గొన్నారు.బస్తీబాట కార్యక్రమంలో అడుగడుగున సమస్యలతో బస్తీలు కొట్టుమిట్టాడుతున్నాయని, అధికారులు,ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యలు తీర్చాలని,ప్రజలు పలు సమస్యల వినతులతో వెంకటేష్ ని అభ్యర్థించారు.కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ లో సమస్యల సుడిగుండంలో కాటేదాన్ డివిజన్ మునిగి తేలుతున్నది.ఎక్కడ చూసినా నోరు తెరుచుకున్న మేనల్లు,తవ్విన రోడ్లు,మంచి నీటిపైప్లైన్ కి రంధ్రాలు పడి మురికి నీరు కాస్త మంచినీటి పైప్ లైన్ లోకి వెళ్లి మంచినీళ్లు కాస్త కలుషితమై దుర్వాసనతో వస్తున్న నీరు తాగా లేక.. ఎవరు పట్టించుకునే నాధుడు లేక.. గోడు ఎవరికి చెప్పాలో తెలియక సతమతమవుతున్న కాలనీవాసులు బస్తీ బాట కార్యక్రమానికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులతో అక్కడి కాలనీవాసులు వారు పడుతున్న గోసను తెలిపారు.ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...కనీసం స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజాపాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వం అభివృద్ధి మా లక్ష్యం అని సంకలు ఎగరేసుకుని తిరుగుతున్న నాయకులు ఎమ్మెల్యే నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న పలు కాలనీలలో ఎందుకు అభివృద్ధి జరుగుతా లేదో మరి అర్థమవుతలేదన్నారు.పెద్ద పెద్ద పూలదండలు పెద్ద పెద్ద శాలువాలు రోడ్డు పొడవున స్వాగతం పలుకుతూ భజనలు చేసే పెద్దలు నివసించే కాలనీలో మాత్రమే అభివృద్ధి చేస్తున్నారన్నారు.కటిక పేదలు నివసించే కాటేదాన్ డివిజన్,మైలార్ దేవ్ పల్లి డివిజన్లో పెద్ద పెద్ద దండలు శాలువాలు రోడ్డు పొడవున స్వాగతం పలికే నాయకులు లేరన్న ఈ కాటేదాన్ మైలార్ దేవ్ పల్లి డివిజన్లపై చిన్న చూపు చూస్తూ ఉన్నారన్నారు.కొన్ని రోజులు ఓపిక పట్టండి గెలిచేది కారే..వచ్చేది కేసీఆర్ సరే..అప్పుడు అభివృద్ధి అంటే ఏందో మేము చూపించామని,మళ్లీ మేమేచూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ శ్రీను,సింహాద్రి,ఆర్.కుమార్,ప్రకాష్,బొంబాయి రవి,నవీన్,సూరి,కార్తీక్,శ్రీను, అశోక్,నాని,మహేందర్,అఖిల్,రామస్వామి,మోహన్,వెంకటరమణ,అనిల్,సంతోష్,మురళి,శేఖర్,కిరణ్,లక్ష్మణ్,వెంకటేష్,పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలి

### గోల్కొండ బీజేపీ ఇన్చార్జ్ వై.శ్రీధర్

**రాజేంద్రనగర్,జులై06(నమస్తే ఉదయం)**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గోల్కొండ బీజేపీ ఇన్చార్జ్ శ్రీధర్ అన్నారు.భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ అధ్యక్షతన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఉప్పరపల్లి బస్ స్టాప్ లో ఆ మహానేతకు పూలమాలేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ గొప్ప విద్యావేత్త,దేశభక్తుడు,33 సంవత్సరాల చిన్న వయసులో కలకత్తా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్



శ్యామ్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బి జె పి

అయ్యారన్నారు.ముఖర్జీ నినాదం ఏక్ దేశ్ మేధో ప్రధాన్,దో విధాన్, దోనిషాన్ నై చెలేగా అని అన్నారు.1947 లో నెహ్రూ క్యాబినెట్లో మంత్రివర్గంలో పనిచేయడం జరిగిందని,కానీ పాకిస్తాన్లో హిందువులని బాధపెడుతున్నారని చూడలేక,నెహ్రూ,పాకిస్తాన్ ప్రధానమంత్రి కొన్ని ఒప్పందాలు చేసుకోవడం వల్ల ముఖర్జీకి అది నచ్చక తన పదవికి రాజీనామా చేయడం జరిగిందన్నారు.ముఖర్జీ 1951లో జంక్షన్ పార్టీని స్థాపించడం జరిగిందని,ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారని జూలై11న కాశ్మీర్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.1953 జూన్ 23న శ్యామప్రకాష్ ముఖర్జీ జైల్లో అనుమానాస్పద స్థితిలో చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయకుడు అంజన్,నారాయణపేట జిల్లా ఇన్చార్జ్ బొక్క బాల్ రెడ్డి,కోరని సదానంద్,సత్యనారాయణ ముదిరాజ్, మేకల వనిత రెడ్డి,గోని శ్రీకాంత్ రెడ్డి,పవన్ కుమార్,మల్లేష్ చారి,మోహన్ రెడ్డి,సురేందర్, శ్రీనివాస్ రెడ్డి,సరిత రెడ్డి,పద్మావతి,యాదగిరి,వేణుగోపాల్,విజయ్ యాదవ్,చంద్రశేఖర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, షేక్ బాషా,మురళి,పలుకు చెరువు నరేందర్,శివశంకర్ ముదిరాజ్,విశాల్,మనోజ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

### హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్,జులై06(సూర్యరేఖ)**





ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలంలో సిసి,బిటి రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది.సుమారు రూ.7.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.కాచారం,చౌదర్ గూడ,పాల్మకూల్ గ్రామాలలో చేపట్టనున్న సిసి రోడ్లు,బీటీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్యచరణ చేపడుతున్నట్లు తెలిపారు.నియోజకవర్గం ప్రజల ఆలోచనలు, ఆకాంక్షల మే-రకు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.నియోజకవర్గం అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో పునసమీక్షించి ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు వివరించారు.ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు కావాల్సిన సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.ప్రజా సమస్యలు పరిష్కరించడంలో తాము ఎల్లప్పుడు ముందుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు,ప్రజాప్రతినిధులు,హెచ్ఎండిఏ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



## విద్యార్థిని ప్రసన్నకు విద్యాశాఖ సంచాలకుల ప్రశంసా పత్రం బహూకరణ

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 6(నమస్తే ఉదయం) :**

జూన్ 2025 నుండి మార్చి 5, 2026 వరకు పాఠశాలకునిరంతరాయంగా హాజరవుతూ అద్భుతమైనసమయపాలన ప్రదర్శించిన గద్వాల మండలం కొండపల్లి ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రసన్నకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ అందించిన అభినందన పత్రాన్ని సోమవారం పాఠశాల ప్రార్థన సమయంలో అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప, ఉపాధ్యాయ బృందం ప్రసన్నను ఘనంగా అభినందించారు. విద్యాశాఖ ఉన్నతాధికారి నుండి ప్రశంసా పత్రాన్ని అందుకోవడం పాఠశాలకే కాకుండా గ్రామానికి ఎంతో గర్వకారణమని, ప్రసన్న క్రమశిక్షణను తోటి విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తోటి విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో పలువురు ఎస్ఐలు బదిలీలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై6(నమస్తే ఉదయం)**

జోగులాంబ గద్వాల జిల్లాలో పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ జోగులాంబ జోన్ డీఐజీ చౌహాన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న బి. సురేష్ ఉండవెల్లి ఎస్సైగా, ఐజ ఎస్సైగా గురుస్వామి, జోగులాంబ గద్వాల జిల్లా వీఆర్‌లో ఉన్న ఎ. కిరణ్ కుమార్ రాజోలి ఎస్సైగా బదిలీ అయ్యారు. ప్రస్తుతం రాజోలి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న కె. గోకారిని జోగులాంబ గద్వాల వీఆర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రధానోత్సవం

### కూకట్‌పల్లికి చెందిన వ్యాపారవేత్త మందలపు సాయిబాబు చౌదరి కి డాక్టరేట్ ప్రదానం

**కూకట్ పల్లి, జూలై 6 (నమస్తే ఉదయం)**




పాండిచ్చేరిలోని కమ్మన్ కళాక్షేత్రంలో నిర్వహించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానోత్సవంలో, హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, వ్యాపారవేత్త మందలపు సాయిబాబు చౌదరి కి డాక్టరేట్ ప్రదానం చేశారు. గత 35 సంవత్సరాలుగా ప్రజా, రాజకీయ రంగాల్లో నిరంతరం ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి కరోనా, స్వైన్ ఫ్లూ వంటి మహమ్మారులు, హుద్‌హుద్, తిత్లీ వంటి తుఫాన్లు, వరదలు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలిచారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాల్లో బాధితులకు అత్యవసర సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు విద్యా సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం, ఉచిత ఆరోగ్య శిబిరాల నిర్వహణ, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. వ్యాపార రంగంలోనూ నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ అందుబాటు ధరల్లో గృహాలను నిర్మించి ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. ప్రజాసేవ, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, సేవా తపనను గుర్తించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ సంస్థ మందలపు సాయిబాబు చౌదరి ని డాక్టరేట్‌తో సత్కరించింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సేవనే జీవిత ధ్యేయంగా కొనసాగిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి కి ఈ గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో సముచితమని కొనియాడుతూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

### ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం

### ప్రగతి నగర్ వన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు

**కూకట్ పల్లి, జూలై 6 (నమస్తే ఉదయం)**



ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని ప్రగతి నగర్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో ప్రగతి నగర్ లో బూతులు 604,605,606 లలో జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, బి ఎల్ ఓ లు సరిత, అరుంధతి, సునీత, బిల్ కలెక్టర్ రమేష్ లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు. అనంతరం మాచర్ల విష్ణు మాట్లాడుతూ18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి” అని పిలుపునిచ్చారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని, ఈ బాధ్యతను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ం






## ఉలిగేపల్లిలో మహిళ ఆత్మహత్యాయత్నం: పరిస్థితి విషమం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 6(నమస్తే ఉదయం)**

కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ఉలిగేపల్లి గ్రామానికి చెందిన సుజాత అనే మహిళ కుటుంబ కలహాల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ క్రమంలో ఇంట్లో ఉన్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మంటలను ఆర్పివేశారు.ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని వెంటనే చికిత్స నిమిత్తం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంటలార్పే క్రమంలో మరో ఇద్దరు మహిళలకు గాయలయ్యాయి. గాయపడిన వారికి గధ్వాల జిల్లా ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారు. మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మల్దకల్ ఎస్ఐ శ్రీహారి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని జరిగిన ఘటనపై విచారించారు.

## పాలిటెక్నిక్ కళాశాలకు అదనపు బస్సు సౌకర్యం కల్పించాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జులై 6(నమస్తే ఉదయం) :**



గద్వాల్ మండలం గోనుపాడు పరిధిలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం గద్వాల అర్టీసీ బస్టాండ్ నుండి ప్రత్యేక అదనపు బస్సు సర్వీసులను నడపాలని విద్యార్థులు సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. గద్వాల నుండి పాలిటెక్నిక్ కళాశాలకు సరైన రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల వందలాది మంది విద్యార్థులు ప్రతిరోజూ రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. కళాశాల ప్రారంభమయ్యే సమయానికి, అలాగే ముఖ్యంగా సాయంత్రం వేళల్లో కళాశాల ముగిసిన తర్వాత గద్వాల్ బస్టాండ్‌కు చేరుకోవడానికి బస్సులు లేక విద్యార్థులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది అని ఆవేధన వ్యక్తం చేశారు సాయంత్రం సమయాల్లో కళాశాల నుంచి బస్సులు లేకపోవడంతో విద్యార్థినిలు చీకటి పడేవరకు రోడ్డుపైనే వేచి ఉండాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని గద్వాల ఆర్టీసీ బస్టాండ్ నుంచి పాలిటెక్నిక్ కళాశాలకు ఉదయం, సాయంత్రం వేళలో ప్రత్యేక అదనపు బస్సులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

## గ్రామ దేవతలకు జలాభిషేకం

### వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేక పూజలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 6(నమస్తే ఉదయం)**



వానాకాలం సీజన్ ప్రారంభమై 35 రోజులు గ డుస్తున్న ఇప్పటి వరకు వర్షాలు కురవకపోవడంతో రైతులు వర్షాలు సమృద్ధిగా కురవాలని పలుచోట్ల సోమవారం గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. మల్దకల్ మండలం బిజ్వారం రైతులు ఎద్దుల బండ్ల మీద గద్వాలలోని నది అగ్రహారం వద్ద ఉ న్న కృష్ణానది వద్దకు తరలివచ్చారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నదీ జలాలను బిందెలలో నింపుకొని ఎద్దుల బండ్ల మీద ఊరేగింపుగా బిజ్వారం గ్రామానికి చేరుకుని పరమశివుని, దేవతామూర్తుల విగ్రహాలకు జలాభిషేకాలు చేశారు. అంతకుముందు గ్రామాల్లో కృష్ణానదీ జలాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు ఆ వరణ దేవున్ని వేడుకుంటూ సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని వేడుకోవడం జరిగిందన్నారు.

## మానసిక పరిస్థితి సరిగ్గా లేని ఓ మహిళ అదృశ్యం

**బుద్వేల్, జూలై 6 (నమస్తే ఉదయం)**



మానసిక పరిస్థితి సరిగ్గా లేని ఓ మహిళ తాను ఉంటున్న కరుణాలయం నుంచి కనబడకుండా పోయింది. రాజేంద్రనగర్ ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి.. బుద్వేల్ శ్రీ శివసాయి కాలనీ లో గల సెయింట్ అల్ఫోన్సా కరుణాలయం లో మూడు నెలల క్రితం మానసిక పరిస్థితి సరిగ్గా లేని హబీబా (34) అనే మహిళ చేరింది. ఐదు రోజుల క్రితం ఆమె కరుణాలయం నుంచి కనిపించకుండా పోయింది. కరుణాలయం నిర్వాహకులు ఫాధర్ థామస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ ఎస్ఐ రాజ్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు. తప్పిపోయిన హబీబా కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## పెంపుడు కుక్కలకు ఉచిత యాంటీ రాబిస్ టీకాలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జులై 6(నమస్తే ఉదయం) :**




గద్వాల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాంతీయ పశు వైద్యశాలలో ప్రపంచ జోనోసిస్ డే సందర్భంగా సోమవారం పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రాబిస్ టీకాలు వేశారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వెంకటనారాయణ స్వయంగా కుక్కలకు టీకాలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుక్కల ద్వారా మనుషులకు వ్యాపించే ప్రమాదకరమైన రేబిస్ వ్యాధి పట్ల పెంపుడు జంతువుల యజమానులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సకాలంలో యాంటీ రాబిస్ టీకాలు వేయించడం ద్వారా పెంపుడు కుక్కలను రక్షించడంతో పాటు, కుటుంబాలను మరియు సమాజాన్ని సురక్షితంగా ఉంచవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఇష్టంతో చదవండి..లక్ష్యాన్ని సాధించండి..

### పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, జూలై 6 (నమస్తే ఉదయం) :**

ఇష్టపడి చదివుతూ,క్రమశిక్షణతో ముందుకు సాగితే ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల మరియు బాలుర ఉన్నత పాఠశాలలో ఎంకేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి ప్రతిభావంతులకు నగదు పురస్కారల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచే సిన ఎంకేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులకు 5000 రూపాయల చొప్పున నగదు పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో పదవ తరగతి అత్యంత కీలకమని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యను అందించడం మూలంగా అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గం వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు మానసిక వికాస శిక్షణ తరగతులతో పాటు విద్యార్థులను ప్రోత్సహించేలా కార్యక్రమాలు చేపట్టడం పట్ల మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యా శాఖ అధికారి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు అశోక్, ప్రభాకర్, వెంకటేష్, రాజు, ఇమ్రాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

### పటాన్చెరులో ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు, జూలై 6 (నమస్తే ఉదయం) :**




భారత మాజీ ఉప ప్రధాని, దేశంలో సామాజిక న్యాయ సాధనకు అవిరళ కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం పటాన్ చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి స్థానిక మాజీ ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు బిక్షపతి, శంకర్, వెంకటేష్, బల్వంత్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జైలు నుంచి పోక్సో నిందితుడు పరార్...

### పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నం

### పరిస్థితి విషమం.. వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలింపు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 6(నమస్తే ఉదయం)**

ఓ పోక్సో కేసులో మహబూబ్‌నగర్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న నిందితుడు జైలు నుంచి పారిపోయిన విషయం జిల్లాలో సంచలనం కలిగించింది. జైల్లు నుంచి పారిపోయిన ఖైదీ స్వగ్రామంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడాడు గమనించిన స్థానికులు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ వైద్యం అందించారు. పరిస్థితి విషమించడంతో వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.వివరాలిలా ఉన్నాయి... వనపర్తి జిల్లా అమరచింత మండలంలో ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని అమ్మాయి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అతడిపై పోక్సో కేసు నమోదు అయింది.దీంతో అతడు 25 రోజులుగా మహబూబ్‌నగర్ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నాడు. ఇదిలా ఉండగా జైలు నుంచి పరారీ కావడానికి కిషోర్ అనేక సార్లు రెక్కి నిర్వహించినట్లు తెలుస్తోంది. తోటి ఖైదీల టవాళ్లను( ఁశీషవశ్రీం ) తీసుకొని బాత్‌రూం ఎక్కి అక్కడి నుంచి గోడ మీదకు చేరి టవాళ్లను ఒకదానికొకటి కట్టి 18 ఫీట్ల గోడ దాటుకొని కిందికి దిగి పరారీ అయినట్లు జైలు సిబ్బంది గుర్తించారు.అనంతరం జైలు అధికారులు వెంటనే స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అటు జైలు సిబ్బంది, పోలీసులు సమీప ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడు స్వగ్రామానికి చేరుకుని ఉ ంటాడని ఆత్మకూరు పోలీసులకు సమాచారం అందించారు. ఇదిలా ఉండగా జైలు నుంచి పరారైన కిషోర్ తల్లిదండ్రులకు ఫోన్‌కాల్ చేసినట్లు గుర్తించారు. జైలు నుంచి పారిపోయి ఇంటికి వస్తున్నానని సమాచారం ఇవ్వగా తల్లిదండ్రులు వారించారు.పరారీ విషయం తెలుసుకున్న జైళ్ల శాఖ డీఐజీ గోప్యంగా విచారణ జరిపి వెళ్లినట్లు సమాచారం. అయితే మహబూబ్‌నగర్ జైలు నుంచి ఖైదీ పరారైనట్లు జైలు శాఖ నుంచి తమకు ఫిర్యాదు అందిందని వన్ టౌన్ ఎస్సై శీనయ్య మీడియాకు వివరించారు.స్వగ్రామంలో ఆత్మహత్య యత్నం జైల్లు నుంచి పారిపోయిన ఖైదీ అమరచింత మండలం నందిమల్ల గ్రామానికి చేరుకుని, అక్కడ నానో యూరియా పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడాడు. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ వైద్యం అందించారు. పరిస్థితి విషమించడంతో వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

## పెయింటింగ్ కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, జూలై 6 (నమస్తే ఉదయం)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గండి మైసమ్మ ఏరియాలో సతీష్ కుమార్ కార్మికుడు పెయింటింగ్ కాంటాక్ట్ దగ్గర పని చేసేవాడు, కార్మికుడు సతీష్ కుమార్ కి గత నెల మార్చి నెల వేతనం మొత్తం 20 వేల రూపాయలు సతీష్ కుమార్ కు రావాల్సి ఉండగా పెయింటింగ్ కాంటాక్ట్ నిర్లక్ష్యం చేస్తూ అతనికి వేతనం ఇవ్వకుండా మాయమాటలు చెప్పి అతని ఇబ్బంది పెట్టేవాడు, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన పెయింటింగ్ కాంటాక్ట్ దగ్గరికి వెళ్లి పెయింటింగ్ కార్మికుడు సతీష్ కుమార్ కు రావాల్సిన వేతనం మొత్తం 20 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మికనాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో, సంతోష్ గౌడ్ సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు...